గల్పిక:

ఏడు బచ్చగాళ్లు

కొడవటి గంటి

బస్ స్టేషన్ ఉదయం పూట అడవి వుడిగా ఉంది. వచ్చే బస్సూ, పోయే బస్సూ; ఎక్కే జనం, దిగేజనం. అందరి మొహాలూ పరికిస్తూ ఇద్దరు పిల్లలు – ఏడేళ్ళ మొగపిల్లాడూ, అయిదేళ్ళ ఆడపిల్లా – భయపడుతున్న మొహాలతో నిలబడ్డారు. జనం మటుకు వారిని గమనించటం లేదు.

ఆడపిల్ల తన అన్నను మోచేత్తో డొక్కలో పొడిచి "ఆయన్ని అడుగుదాం" అంది.

మొగపిల్లాడి మొహం మరింత విషణ్ణమయింది.

"నువ్వే అడుగు"

ఆడపిల్ల ముఖం చూసితీరాలి. ఆ మొహంలో భయమేకాక, అన్నపిరికి తనానికి కోపమూ, పరాజయమూ నన్న ఆదుర్దాకూడా కనిపిస్తున్నాయి. నరాలన్నీ బిగపట్టి ఆ పిల్ల, లంగాలోనుంచి డబ్బులుతీసి లెక్కపెట్టుతున్న పెద్దమనిషి దగ్గరికిపోయి, "బాబూ, ధర్మం చెయ్యండి, అన్నది.

పాము కాటేసినట్టు ఆ పెద్ద మనిషి పిల్లకేసిచూసి నిర్ఘాంత పోయినాడు.

"ఏసి నీతాడు తెగా! ఎవరి పిల్లవు నీ బట్టలు చూస్తే నువు బిచ్చగత్తె కన్నే లేవే? మద్రాసు తెగులు నీకు పట్టుకుందా?"

పిల్లకి కళ్ళంబడి నీళ్ళు తిరిగినై. చుట్టూ చూసింది. అన్న ఎటో దూసుకున్నాడు. ఆ పిల్ల రెప్పలార్పుతూ ఆ మనిషికేసి చూసిందేగాని వెళ్ళిపోలేదు.

"మీ యిష్టం వచ్చినంత ఇవ్వండి." అన్నాడి.

"నేను నీకొక్కదమ్మిడీ ఇవ్వనుపో" విధిలేక ఆపిల్ల కదిలింది.

"ఏయమ్మాయ్? ఇట్టారా? ఏమిటి, బిచ్చమెత్తుతున్నావా?"

"అవునండి. నాకోసం కాదు."

చొక్కా చెంగులు వైకెత్తి పట్టుకు నుంచున్న ఆపిల్లను చూస్తే ఈ యాచకుడికి మచ్చుకేసింది.

"ఏమయ్యా ఏమన్నావ్?"

"మీ యిష్టం ... మీ మొహం చూసినట్టుంది."

"చూసినట్టన్నందుకు ఇదుగో–"

పిల్ల చొక్కాలో పావలా పడింది. పిల్ల మొహం వికసించింది.

"మీకు చాలా పుణ్యం."

పిల్ల పావలాతీసి జేబులో వేసుకుని మళ్ళీ చొక్కాచెంగుల పట్టుకుని పక్కకు తిరిగింది. అన్న ప్రత్యక్షమయాడు.

"ఎంతిచ్చాడే?"

"పావలా"

"ఎవరో తెలుసా?" చెవులో ఆ సినిమా నటుడు పేరు ఊదాడు.

పిల్ల ఆశ్చర్యంతో, అప్పుడే కారెక్కి వెళ్ళిపోతున్న పావలా దాతవైపు చూసింది.

ఇద్దరి మొహాల్లోకి ధైర్యం వచ్చింది.

"అమ్మా, ధర్మం చెయ్యండి... బాబూ, ధర్మం చెయ్యండి."

మధ్యాహ్నం వాళ్ళు ఇంటికి వెళ్ళేసరికి వాళ్ళ మొహాలు ఉత్సాహంతో జీవురించి ఉన్నాయి.

"మా దుంపతెగ! ఎక్కడికి వెళ్లారా? ఏమైనారో అని మాడిలిచస్తుంటేనూ! పెంకులల్లే మొహాలువేసుకుని, చూడు, ఎట్లా ఉన్నారో! పోయి, సబ్బేసి మొహాలు కడుక్కోండి కూడే దుద్దురుగాని..."

అన్నాలు తిని తల్లికి తెలీకుండా పిల్లలు మళ్ళీ బయటికి వెళ్ళారు.

"ఈసారి స్టేషనుకు పోదాం," అన్నాడి పిల్ల...మరో వారం రోజులకు పత్రికలో పడింది.

"వరదబాధితులకు ఇద్దరు పసికందులు పంపిన విరాళం రెండు రూపాయల మూడుఅణాలు!"

మీల్లుల మూసివేత, వ్యాపారంలో మాంద్యం

మన ఆర్థిక వ్యవస్థపై బ్రిటిష్ వారి గుత్తాధికారం

ఆదోని పట్టణం ఆంధ్రదేశంలో ఒక పెద్ద వ్యాపార, పారిశ్రామిక కేంద్రం. ఇది బొంబాయి, మద్రాసు లైనులో గుంతకల్లుకు 30 మైళ్ళు ఉత్తరంగా వుంది. ఇచ్చట ప్రధానమైన వ్యాపారం పత్తి, శెనక్కాయ. సంవత్సరానికిసుమారు రు. 7 కోట్లు పైబడి సరుకు, శెనక్కాయ వ్యాపారం జరుగుతుంది. ప్రతిసంవత్సరం 2000 వ్యాగన్లు శెనక్కాయ, సూనె ఎగుమతి అవుతుంది. (వ్యాగను 17 టన్నులు). 60 వేల దూ చేళ్ళు ఎగుమతి అవుతాయి (చేలు 392 పౌనులు.)

బంగారం, వెండి వ్యాపారములో రాయలసీమజిల్లా లన్నింటికంటే యిది పెద్దది. సుమారు ఒక కోటిరూపాయల వ్యాపారం జరుగుతుంది. (సంవత్సరానికి) 1944 నుండి 1945 వరకూ సుమారు 1 లక్ష తులాల బంగారం వ్యాపారం జరిగింది. కిరాణి, జౌళి వ్యాపారం కూడా పెద్దది. ఏటా 50, 60 లక్షల రూపాయల జౌళి వ్యాపారం జరుగుతుంది.

ఇక్కడి చేతివృత్తులలో ప్రధానమైనవి చేనేత గుడ్డలు, జంఖానాలు 3000 చేనేత మగ్గాలున్నవి. 1900 జంఖానాలు నేసే మగ్గాలున్నవి. జంఖానా పరిశ్రమ చాలా ప్రసిద్ధి కెక్కినది.

ప్రధానమైన పరిశ్రమలు

పెద్ద పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశమున్నా, ప్రభుత్వ విధానంవల్ల వెనుకబడిన పరిశ్రమలు మాత్రమే వున్నాయి.

ఇచ్చటనున్న పరిశ్రమలు: పది దూదిప్రెస్సులు, 58 శెనక్కాయసూనె ఎక్సుపెల్లర్లు, 286 ప్రత్తి జిన్నులు, 18 సూనె రోటరీలు, 20డికార్టికేటర్లు పైమెషినరీలన్నీ 31 ఫ్యాక్టరీలలో వున్నాయి. ఇటీవల స్థాపించబడిన 2 నూలు మిల్లులుకూడావున్నవి. (సుమారు 20 వేల కదురులు) 5 ఫౌండరీలు వున్నాయి.

పై పరిశ్రమలన్నిటిలో పనిచేసే కార్మికులు 5000. ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులు 1000. నిరుద్యోగులు 4000.

ఎక్స్ పెల్లర్ల మూసివేత

జిన్నింగు, ప్రెస్సింగు, డికార్టికేటర్లు సీజనల్ ఫ్యాక్టరీలు; ఆయిల్ ఎక్సుపెల్లర్లు, నూలు మిల్లులు, ఫౌండరీలు సంవత్సరం పొడుగునా పనిచేస్తూ వుండేవి. పంటలు తక్కువై సరుకు లేనందువల్ల సీజనల్ ఫ్యాక్టరీలను కూడా మామూలు కాలం కంటే ముందుగా మూసివేశారు. శెనక్కాయ పంట 4 అణాల కంటే ఎక్కువ పండనందున సూనె వ్యాపారంలో లాభాలు వస్తున్నప్పటికీ ఎక్సుపెల్లర్లు మూసివేశారు. శెనక్కాయ నూనె వ్యాపారానికి ఆదోని ప్రసిద్ధి. ఇచ్చట దిగుబడి 44% ఇంత దిగుబడి రాష్ట్రంలో ఎచ్చటా లేదని తెలుస్తున్నది. వున్నకొద్ది సరుకును మాడు షిఫ్టులలో చేసేపనిని 2 షిఫ్టులలోనే కార్మికులచేత చేయించి సరుకు అయిపోయిందని ఫ్యాక్టరీలు మూసివేశారు.

పెద్దయెత్తున నిల్వలు

నూలు మిల్లులలో కూడా నూలు సుమారు 6, 7 లక్షల రూపాయల విలువగల నూలుస్టాకు నిలబడినట్లు తెలుస్తున్నది. ఏపనులూలేనైన నూలు మిల్లులు కూడా మూసివేయవచ్చునని భయపడు చున్నారు. (2 నూలు మిల్లులలో 1000 మంది పనిచేస్తున్నారు.) నూలు మిల్లులు తప్ప తక్కిన ఫ్యాక్టరీలన్నీ మూసివేయబడి సుమారు 4000 మంది నిరుద్యోగులయ్యారు.

నిరుద్యోగ తీవ్రత

చేతి వృత్తులలో ప్రధానమైన చేనేత గుడ్డ విడుదలకాక బొత్తిగా నిలిచిపోయింది. దీనివల్ల సుమారు 10 వేల మంది నిరుద్యోగులై పస్తులతో కాలం వెళ్లబుచ్చుచున్నారు. జంఖానా పరిశ్రమకూడా బొత్తిగా నిలిచిపోయి ఆ కార్మికులు కూడా పస్తులతో కాలం గడుపుతున్నారు. (చేనేత, జంఖానా కలిసి 10 వేలు)

పురిమెట్ల వెంకట్రామప్ప

జనపనార మిల్లులు కూడా మూసివేశారు. శెనక్కాయ నూనె వ్యాపారానికి ఆదోని ప్రసిద్ధి. ఇచ్చట దిగుబడి 44% ఇంత దిగుబడి రాష్ట్రంలో ఎచ్చటా లేదని తెలుస్తున్నది. వున్నకొద్ది సరుకును మాడు షిఫ్టులలో చేసేపనిని 2 షిఫ్టులలోనే కార్మికులచేత చేయించి సరుకు అయిపోయిందని ఫ్యాక్టరీలు మూసివేశారు.

పెద్దయెత్తున నిల్వలు

నూలు మిల్లులలో కూడా నూలు సుమారు 6, 7 లక్షల రూపాయల విలువగల నూలుస్టాకు నిలబడినట్లు తెలుస్తున్నది. ఏపనులూలేనైన నూలు మిల్లులు కూడా మూసివేయవచ్చునని భయపడు చున్నారు. (2 నూలు మిల్లులలో 1000 మంది పనిచేస్తున్నారు.) నూలు మిల్లులు తప్ప తక్కిన ఫ్యాక్టరీలన్నీ మూసివేయబడి సుమారు 4000 మంది నిరుద్యోగులయ్యారు.

నిరుద్యోగ తీవ్రత

చేతి వృత్తులలో ప్రధానమైన చేనేత గుడ్డ విడుదలకాక బొత్తిగా నిలిచిపోయింది. దీనివల్ల సుమారు 10 వేల మంది నిరుద్యోగులై పస్తులతో కాలం వెళ్లబుచ్చుచున్నారు. జంఖానా పరిశ్రమకూడా బొత్తిగా నిలిచిపోయి ఆ కార్మికులు కూడా పస్తులతో కాలం గడుపుతున్నారు. (చేనేత, జంఖానా కలిసి 10 వేలు)

జవుళీపావు, కిరాణి, మరాఠ, ఇనుము, దూది, శెనక్కాయ దల్లాల అంగళ్ళలో వ్యాపారం మందగించినందున సుమారు 300 మంది గుమాస్తాలను తొలగించారు. వీరంతా దుర్భరమైన కష్టాలకు గురియగుచున్నారు.

బిల్డింగులు కట్టి జీవించే చేద్దారు కూలీలు సుమారు 1600 మంది పనులు లేక కటకట పడుచున్నారు.

బస్సు, లారీలలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, క్లీనర్లు, హమాలీలు సుమారు 140 మంది నిరుద్యోగులయ్యారు.

లోడింగు, అన్‌లోడింగు కార్మికులు సుమారు 200మంది నిరుద్యోగులయ్యారు.

దూది, శెనక్కాయ దల్లాలి అంగళ్ళలో పనిచేసే హమాలీలు సుమారు 260 మంది నిరుద్యోగులయ్యారు.

60 మంది మునిసిపల్ కార్మికులు తొలగింపబడి జీవిస్తున్నారు. (పట్టణ జనాభాకు తగినట్లు స్టాఫును పెంచవలసిన అవసరంఉంది)

వీరుగాక గీత పనివారు సుమారు 2000 మంది నిరుద్యోగులుగా వున్నారు.

మొత్తం 18,460 మంది నిరుద్యోగులైనందున పాపు, కిరాణి, జౌళి వగైరా వ్యాపారం మందగించింది.

బ్రిటిష్ కంపెనీల దోపిడీ

వాల్టాస్, రాలీ కంపెనీలు ఆదోని, గుంతకల్లుపట్టణాలలో దూది, శెనక్కాయ ఖరీదు చేసే గుత్త వ్యాపారస్థులు. ఈ రెండు కంపెనీలు సుమారు 100 సంవత్సరముల నుండి మన నుండి సరుకులైన దూది, శెనక్కాయ చౌకగా కొని కొన్నిరోట్లు గడించినారు. ఈరోజుకు కూడా మన మార్కెట్టులో పెద్ద యెత్తున దూది, శెనక్కాయ వ్యాపారం సాగిస్తున్నారు. ఇచ్చట వున్న రాయలసీమ నూలు మిల్లుకు రాలీ కంపెనీ బ్రోకర్లు ప్రభుత్వం బ్రిటిష్ కంపెనీల వ్యాపారాన్ని రద్దు చేయనందునవిదేశీ సరుకుల పోటీనుండియున పరిశ్రమలను రక్షించనందున ఈదుస్థితి ఏర్పడింది. ప్రతి శెనక్కాయ విస్తారంగా పండుతున్న ఈ ప్రాంతంలో ఒక్క బట్టల మిల్లు కూడా ఇంతవరకు స్థాపించబడలేదు. ఇటీవల రెండునూలు మిల్లులు స్థాపించబడినాయి. అందువల్ల వెయ్యిమందికి పని కలిగింది. బట్టల మిల్లులు, వనస్పతి ఫ్యాక్టరీలు, సబ్బుల ఫ్యాక్టరీలు నిర్మించి వుంటే కొన్ని వేలమందికి పనికలిగి వుండేవి. విదేశీ కంపెనీల గుత్తాధికారాన్ని తొలగించివుంటే, ముడిసరుకులకు మంచి ధర దొరికి రైతుల కొనుగోలుశక్తి పెరిగి వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందివుండేవి.

భూస్వాముల పీడన

ఈసంక్షోభానికి రెండవ కారణం భూస్వాముల పీడనానిదానంవల్ల వ్యవసాయం క్షీణించడం. ఆంధ్రరాష్ట్రంలో జరుగుతున్న ఆదోని, ఆలూరు, గుంతకల్లు తాలూకాలు ఆదోని మార్కెట్టుపై ఆధారపడియున్నాయి. ఈతాలూకాలలో భూస్వామ్య విధానం చాలా వికృతరూపం దాల్చింది. వందలు, వేల ఎకరాలుకలిగిన భూస్వాములున్నారు. వీరు గ్రామాలలో కిరీటంలేని రాజులు. గ్రామాల ప్రజానీకం వీళ్ళపుప్పెటలో వున్నారు.

వీరు నెలకు నూటికి రు 2-8-0 నుండి రు 3-0-0 వరకూ వడ్డీకిచ్చి ధనం సంపాదిస్తారు. ధాన్యం నాలుగు 4 కడవలు యిస్తే 6 కడవలు గుంజుతారు (6 సెలకలు) భూమిగుత్తలు ఎకరానికు రు 30/- నుండి రు. 70/- వరకూ వుంటాయి. కోరు అయితే మూడు పాళ్ళు భూస్వాములు, 1 పాలు రైతుకు గ్రామాల వ్యవహారాలు వీళ్ళవే వర్షాలు సరిగాలేక ప్రతిసంవత్సరం రైతులు భూములు గుప్తక్రిందనో, అప్పులక్రిందనో భూస్వాముల స్వాధీనమవుతున్నాయి. భూమి ఎట్లా కొద్దిమంది చేతులలోకి పోయిందో ఈక్రింది ఉదాహరణలు చూడండి.

ఆలూరు తాలూకాలో ఉరుళ్ళగొండి కిడ్లకు 18 వేల ఎకరాల భూమి వున్నది. హోలహన్వి, అగ్రహారం కిడ్లకు తాలూకాలోని దాదాపు అన్ని గ్రామాలలో భూమి వున్నది. రాయదుర్గం తాలూకాలో కేవంట్ల కేశన్న అనే భూస్వామికి 3000 ఎకరాల మెట్ట, 200 ఎకరాల మాగాణి వున్నది. ఆదోని తాలూకాలో ఎలె మల్లేశప్పకు (రాయలసీమకే పెద్ద వడ్డీ వ్యాపారి) 12 వేల ఎకరాల మంచి పల్లపేగడి భూమి వున్నది.

ఈవిధంగా ప్రతి గ్రామానికి నందలు, వేల యెకరాలు కలిగిన భూస్వాములు రైతులను, కూలీలను జలగలు పీల్చినట్లు పీలుస్తున్నారు. అందువల్ల రైతులు, కూలీలు నిరుపేదలై పోయినారు. ప్రభుత్వ ఈ భూస్వాముల రక్షణకు కంకణం కట్టుకున్నది. రైతులకు, కూలీలకు కనీస కూలిదారీ చట్టం చేయగా, రైతుల, కూలీల ఋణభారాన్ని రద్దుచేయ్యకు. కడప తక్కావి అప్పులు కూడా రైతులకు యివ్వకుండా శాస్త్రవైన మెత్తాలను భూస్వాములకు ఇచ్చివేశారు. పైగా ప్రభుత్వం యేటా ప్రత్యక్ష పరోక్షపు పన్నుల ద్వారా రైతులను, కూలీలను కొల్లగొట్టుచున్నది.

(మిగతా 7 వ పేజీలో)

మన సంగీతానికి అంతర్జాతీయ ప్రతిపత్తి

(3 వ పేజీ తరువాయి)

అడుగుతున్నారు "శాస్త్రీయ సంగీతం ఎందుకు ప్రచారబలం సంపాదించుకోలేక పోతున్నది?" ఇది వేయతగ్గ ప్రశ్నయే. ఒక్క మాటలో దీనికి నా సమాధానం చెబుతాను. శాస్త్రీయ సంగీత కోవిదులు శాస్త్రీయ సంగీత టెక్నిక్ మీదను గ్రామరు మీదను ఎక్కువ పట్టుదల వహిస్తున్నారు. వాటికే వారిదృష్టిలో ప్రాధాన్యత. కళామయమైన, రసావేశంపై వారికి చూపు తక్కువ. రసావిష్కరణ జరగనందు వలన తన్మయీభావం లోపించి, కేవలం సంగీతం యాంత్రిక పద్ధతులపై సాగిపోతున్నది నేను చెప్పిన ఈ దోషం గానకచేరీలలో, బ్రాడ్ కాస్టింగ్‌లలో వినవచ్చే శాస్త్రీయ సంగీతాలు రెండింటికీ వర్తిస్తున్నది.

శాస్త్రీయ సంగీత మంటే మాటలతో పని కాదు; కష్టసాధ్యమైనది. అందువలన గాయకుడు ఎంతో కృషి చేయవలసి వుంటుంది. చాల కాలం వినియోగించవలసి వుంటుంది. ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వుంటుంది. దీని నభ్యసించడానికి కొన్ని ఏళ్ళు పూర్తి పడుతుంది. త్వర త్వరగా శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించగల మనుషుని "సంగీత మనకు గల ఆత్మను" స్వాధీనం చేసుకోకుండా తొందరపడడము మంచిది కాదు.

శాస్త్రీయ సంగీతజ్ఞులలో మరొక అడుగు వున్నది. ఒక కృతిని తాను పాడుతున్నపుడు, ఆ కృతిలోని భావార్థాలను ఎంతమాత్రం పట్టించుకోకపోవడము వలన, దాని నిష్టమొచ్చినట్లు ఉచ్చరించడం వలన, ప్రజల కది రుచించకుండా పోతున్నది. ఎక్కువ మందిని ఆకర్షించలేకపోతున్నది.

బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్

బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్‌కు అత్యావశ్యకమైనవి మూడు: (అ) చక్కని శేటయిన కంఠం (ఆ) స్పష్టమైన ఉచ్చారణ (ఇ) సాంకేతిక నైపుణ్యానికంటె కళాభిజ్ఞత.

చక్కని కంఠమంటే, గాయకుడ్డేశం మృగువుగా వాజుకుగ, సాఫీగవుండడం. గాత్రంలో అనుచితమైన ధ్వనివినిపించకూడదు. కంఠం మార్దవంగానే కాక "ఖణీ"గా ఉచ్చైస్వరం తూచినట్లు వుండడం అవసరం. కంఠ ధ్వని చక్కగా వున్నప్పటికీ, ఉచ్చైస్వరం బాగులేకపోవడం నేను చాలామందిలో గమనించాను. ఒక్కొక్కసారి హాలత్తుగా తార స్థాయినందుకుంటూ, వెంటనే అకస్మాత్తుగా గొంతుధ్వని నేలకొరిగినట్లు మంద్ర స్థాయిలోని పడడం కూడా నేను చూశాను.

బ్రాడ్‌కాస్టింగ్‌లో తమ కంఠాన్ని యిష్టమొచ్చిన విధంగా అనేక గతులతో వినిపించవచ్చునని కొంతమంది గాయకులు అనుకుంటూ వుంటారు. ఇది కేవలం ఒక భ్రమ. అలాగ చేయడమువలన, మైక్ ముందు గాయకుల గాత్రం ఫెలవుతుంది. గాయకుల గాత్రంమీద గాయకులే అధికారం తొలగిపోతుంది. మైక్ ముందు నిలబడి తలను అటు ఇటు ఊపడం అతి దగ్గరలో సప్తమ స్వరాన్ని అందుకోవడం మంచిదికాదు. తార స్థాయిలోనిసప్తమ స్వరాన్నందుకున్నపుడు మైక్‌కు దూరముగా జరగడం వలన గాత్రం బాగుంటుంది.

శాస్త్రీయ సంగీతాన్ని ప్రచారం చేసేటపుడు, గొప్పశాస్త్రజ్ఞుల ఆలాపనతో ప్రారంభించి స్థాయినందుకుంటారు. అప్పుడు రాగస్వరూపాన్ని క్రమక్రమంగా విస్తరిస్తారు. ఇది గానకచేరీలలో అవలంబించే పద్ధతి తప్ప బ్రాడ్‌కాస్టింగ్‌లో కాదు. కచేరీలలో ఒకగంట రాగాలాపనచేస్తే చేయవచ్చును. మైక్ ముందు 30 నిముషాలు మించిన కాలవ్యవధి వుండకూడదు. బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్‌లో గాయకుని ఎదుట ప్రేక్షకులు వుండరు. గాయకుని శారీరక చలనాలు, కదలికలు, వారు చూడరు. అందువలన కేవలం తమ గానంతోనే శ్రోతలను పరవశులను చేయవలసివుంటుంది.

కొన్ని సూచనలు

గానానికి కావలసిన వాతావరణాన్ని, "మూడ్"ను సృష్టించుకొనేందుకు తగు మాత్రంగా ఆలాపన చాలును. స్థాయీ అంతరాలను పాడిన తరువాత, ఇక గానాన్ని వెంటనే విస్తరించుకోవాలి స్వరం తూచి తే స్వరంగా గాయకులవనేసే సాధారణ పద్ధతికి బదులు, రెండు మూడు ప్రధాన స్వరాలతోనే దీనిని సాధించవచ్చును. [illegible] విముఖ [illegible] చేసుకోవాలి [illegible] పద్ధతిని అవలంబిస్తున్నారు. మన సంగీతంలోని పూర్తి మెలకువలను, సున్నితనీయడం, మంచి పద్ధతికాదు. సంగీతంలోని ఆత్మను శ్రోతకు అందివ్వాలి. రసమయభావాన్ని కలిగించాలి. మధురమైన చిత్రీకరణకు ప్రయత్నించాలి. పలికే పలుకులలో వైవిధ్యం మైక్ ముందర ఎంతో అవసరం.

శాస్త్రీయ సంగీతం అత్యున్నతమైన ఒక విద్య అయినప్పటికీ అది ప్రజలను ఆకర్షించడంలేదు మరి దేశంలో వినవచ్చే వివిధ రీతుల సంగీతానికి అదే ప్రాతిపదిక!

లైట్ మ్యూజిక్

ఈ రోజులలో ఒక ఆచారం ప్రబలిపోతున్నది ఫిల్ములలోను, గ్రామఫోను రికార్డులలోను "పాశ్చాత్య సంగీతంలోని చౌకబారు రీతులను, పాటకులు ప్రవేశపెడుతున్నారు. ఇందువలన కొనసరుకు మన భారతీయ సంగీత మాధుర్యమే నశించి పోతున్నది. భారతీయుల నిశిత ఉపజ్ఞతకిది కీడును కలిగిస్తున్నది. ఒక పాటలోని భావాన్ని రాగాలతో అతి సులభంగా అభివ్యక్తీకరించ వచ్చును. అవసరమైనట్లుగా "మూడ్"ను మార్చుకోవచ్చును.

ఒకసారి ఒక డ్యాన్సుట్యూను, విషాద మయమయిన భావాన్ని వ్యక్తీకరించేటందుకు ఉపయోగించడం నేను చూశాను; ఇటువంటి పొరపాటులు జరగకూడదనుకుంటే సంగీతజ్ఞులు పాటను ట్యూన్ చేస్తున్నపుడు ఆ పాటలోని మూడ్‌ను అర్థం చేసుకోవాలి.

బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్‌కలెకాక ఫిల్ము మ్యూజిక్ గ్రామఫోను రికార్డులు బాగాప్రసిద్ధిమీద ఆధార పడతాయి. వ్యాపారపరిశీలన అని కలిగివుంటాయి.

మన దేశంలో సంగీత కళా శాలలు వున్నాయి. విశ్వ విద్యాలయాలలో వున్నాయి ప్రతి సంవత్సరం విద్యార్థులనేకమంది తయారవుతున్నారు. ఈ విద్యార్థులలో చాలమందికి సంగీత శాస్త్రం తెలుసును; కాని కొంతమందికి దీనిని ఆచరణలో చక్కగాపెట్టడం తెలియదు; ప్రత్యక్ష శిక్షణ, అనుభవం, అభివృద్ధి కావాలి;

బ్రాడ్‌కాస్టింగ్ సంగీతం మన దేశంలో అతి శీఘ్రకాలంలో ప్రాధాన్యత వహిస్తుంది. అందువలన బ్రాడ్‌కాస్టింగ్ సంగీతాలలోని మెలకువలను కళాశాలల విద్యార్థులకు బోధించాలి. శెశవాస్థలోవున్న బ్రాడ్‌కాస్టింగ్ మ్యూజిక్‌కు పరిశోధనల వలన ఎంతో బలం కలుగుతుంది. కళాశాలలలో దీని నభ్యసించడంవలన యిది అభివృద్ధి అవుతుంది.

అంతర్జాతీయ సంగీతం

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మన భారతీయ సంగీతానికి అంతర్జాతీయతను కలిగించడమెలాగ అని ఆలోచించవలసిన తరుణమిది అంటేమనసంగీతాన్ని విదేశీ [illegible] కలుపుగా [illegible] పద్ధతిని అవలంబిస్తున్నారు. మన సంగీతంలోని పూర్తి మెలకువలను, సున్నితత్వాన్ని వివిధ ప్రణాళికలు స్వరాలను విదేశీయులవారు విని ఆనందించవలసినంటే మనం కూడా అందు కనువైన "స్టాఫ్ నొటేషన్" పద్ధతినినలుపతరం చేసుకోవలసి వుంటుంది అప్పుడు మన సంగీతానికి అంతర్జాతీయ ప్రతిపత్తిసిద్ధిస్తుంది.

ఇంతేకాకుండా, భారతీయ సంగీత శాస్త్రాన్ని అవగతంచేసుకున్న పండితులను, గొప్ప గాయకులను విదేశాలకు మనం పంపించాలి. మార్గ, దేశి సంగీత నిష్ణాతులను విదేశాలకు పంపించడం వలన ఎంతో మేలు జరుగుతుంది. స్టాఫ్ నొటేషన్‌కు సంబంధించిన గ్రంథాలను సోదాహరణంగా ప్రకటించడం అత్యవసరం.

దాక్షిణాత్య ఉత్తరాహ సంగీత సమస్యయం

ఉత్తరదేశ సంగీతం విస్తృతమయింది. ఖట్ ఖడే, కామార్ తైలంలని వివిధ పథాలు. ఇవుడు దేశంలోవున్న వివిధ సంగీత శైలులన్నిటిని సమన్వయం చేయాలి. అన్ని తరగతుల సంగీతజ్ఞులు ఆమోద పొందే సాధారణశైలి ఇందువలన ఏర్పడగలదు. ఉత్తరాహ దాక్షిణాత్య సంగీతజ్ఞులందరిని ఆమోదితిని కలిగించడమేకాక, సంగీతశాస్త్రాన్ని సంపన్నవంతం చేస్తుంది. సంగీతంలో మార్గ, దేశి అనే ప్రత్యేకలక్షణాలు జాగ్రత్తగా కాపాడాలి. సివాదాగ్రస్థమైన గానాలకు ఒక స్థానాని సమకూర్చడంవలన మన సమస్యలు సులభతర మవుతాయి.

ఇదివరకు అనేకమంది సంగీతజ్ఞులు ఈ విషయంలో కృషి సల్పారు. ఇపుడు ప్రభుత్వం దీనిపట్ల శ్రద్ధవహిస్తే ఈ సమస్యలిట్టే పరిష్కార మవుతాయి.

ఆదోనిలో వేలాది కార్మికుల నిరుద్యోగం

ఫ్యూడల్ దోపిడీవల్ల ప్రజల కొనుగోలు శక్తి పతనమవుతున్న వైనం

ఆంధ్రదేశంలోని పారిశ్రామిక కేంద్రాలలో ఒకటైన ఆదోని పట్టణంలో ఇటీవల అనేక పరిశ్రమలు ఒకదాని తర్వాత ఒకటి మూసివేయబడ్డానికి కారణం రాలీ, వాల్‌టాస్ మొదలైన బ్రిటిష్ కంపెనీల ఆధిపత్యమేననీ, ఫ్యూడల్ భూస్వాముల నిరంకుశచర్యలవల్ల వ్యవసాయ దినుసుల ఉత్పత్తి క్షీణించి ముడిపదార్థాలు తగినన్ని లభించడం లేదనీ రచయిత ఈ వ్యాసంలో వివరిస్తున్నారు.

తెలిగ్రాం: 'స్వర్ణభూమి' రు. 75,000 లు రిజిష్టర్డు నెం. 2791

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి.

అన్నీ సరియైన 15 బహుమతులకు పంచిపెట్టబడును.

అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు 5000 లు; మొదటి రెండు వరుసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు 1000 లు; మొదటి ఒక వరుస సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు 90 లు; ఎ. బి. లేక ఎ. సి. సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు 20 లు పంచిపెట్టబడును.

ఎ	బి			
సి				

ఇచ్చట చూపిన చదరములో 19 నుంచి 24 వరకు అంకెలువాడి నిలువుగాగాని, అడ్డముగాగాని, రెండు బిమూలలలుగాగాని ఎటు కూడినను మొత్తం 66 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒక్కసారే వాడవలెను.

ఆఖరి పోస్టింగుతేదీ 19-9-53; ఫలితం 30-9-53; ప్రవేశరుసుం ఒక ఎంట్రీకి రు. 1, 4 ఎంట్రీలకు రు 3 లు; ప్రతి 8 ఎంట్రీల సెట్ రు 5 లు.

చివరి ఫలితం

16	18	25	11
15	21	22	12
19	17	10	24
20	14	13	23

మొత్తం 70

రూల్సు:– పైచేటు వంతున నియమిత రుసుముతో తెల్లకాగితముమీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చు. రుసుము మనియార్డరు ద్వారాగాని, పోస్టల్ ఆర్డరుద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్ట్ ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిష్టరు కవరులో పంపితే మంచిది. ఢిల్లీలోని ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిట్టు చేసిన సీల్డు సొల్యూషనుకు లేక వరుసలకు సమానంగానున్న సొల్యూషనే సరియైనదిగా ఎంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తం రు 53,250 లు. మాకు చేరిన అంతా సరియైన సొల్యూషనుల సంఖ్యనుబట్టి మారును. కాని గ్యారంటీ చేయబడిన బహుమతులు మాత్రం మారవు. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత ఎడ్రసువ్రాసి, బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. సెక్రటరీ తీర్చే భాగ్యముగానూ, న్యాయబద్ధమైనదిగానూ ఉండును. మీ ఎంట్రీలు, రుసుములు దిగువ ఎడ్రసుకు పంపండి.

Capital Traders (18) Regd, Ch. Chowk, Post Box 1475, Delhi.



గ్రంథపరిచయం

కమ్యూనిస్టులూ - సాహిత్యం

రచయిత: కొత్తపల్లి రంగారావు (విద్యాప్రవీణ - భాషా ప్రవీణ)

ప్రకాశకులు: అరుణోదయ ప్రచురణలు (అమృతలూరు పోస్టు, గుంటూరుజిల్లా)

70 పేజీలు వెల: 0-12-0

ఈ పుస్తకంలో (1) 'కమ్యూనిస్టులూ-సాహిత్యం' (2) 'కళాశాస్త్ర వాఙ్మయాలూ - కమ్యూనిజం' అనే రెండు వ్యాసాలున్నాయి. 'అవతారిక' 'స్వనియమం' అంటూ పుస్తకాన్ని పరిచయంచేసే రెండు ఉపోద్ఘాతాలున్నాయి.

ఉపోద్ఘాతాల్లోనూ, వ్యాసాల్లోనూ కూడా సాహిత్యం యెడల ముఖ్యంగా 'గత ఇరవై సంవత్సరాల్లో ఆధునిక ఆంధ్ర వాఙ్మయంలో కలిగిన విప్లవ పరిణామాలను' గురించి రచయిత స్వీయ దృక్పథాన్ని విశదీకరించుకున్నారు. అలాగే 'కళాశాస్త్ర వాఙ్మయాలకూ జీవితానికీవున్న సంబంధాలను గురించి రచయితతమ అభిప్రాయాలను వెల్లడించారు.

కాని శ్రీ రంగారావుగారు వీటిని తమ స్వంత అభిప్రాయాలుగా చెప్పకుంటే, వాటి బాగోగులను లోతుగా తరచవలసిన అవసరముండేది కాదు. అలా గాకుండా పుస్తకానికి నామకరణం చేయడంలోనే కమ్యూనిస్టుల తరఫున! సమీక్ష చేస్తున్నట్లుగా నూ, అభ్యుదయ రచయితల పుణ్యమం తరఫున పర్యాలోచించుతున్నట్లుగా నూ ఉపక్రమించారు. పుస్తకంలోని అభిప్రాయాలు కేవలం రంగారావుగారివే; అభ్యుదయ రచయితల పుణ్యమున్నూ